# ఆఖరిమజిలి

తారక రామారావు



“ఏమండీ ! ... మిమ్మల్నేనండీ”

ఆగి వెనక్కు తిరిగి చూశాను. తొమ్మిదేళ్లుండవచ్చు కుర్రాడికి! వగరుస్తూ, నిలబడి “ఆవిడ మిమ్మల్ని పిలుస్తున్నారండీ !” అన్నాడు.

ఆ కుర్రవాడు చూపించిన వేపు చూశాను. రెండంతస్తుల మేడ ! పోర్టికోలో ఆవిడ నా వేపు చూస్తూ నిలబడి వున్నది.

సంశయించాను. ఆవిడ ఎవరో నాకు తెలియదు. పైగా ఈ ఊరికేనే కొత్త ! మనిషిని పోలిన మనిషి వుండవచ్చు. ఎవరో అనుకుని నన్ను పిలిచిందేమో ? అనుమానం.

“రాండి !”

“ఎవరావిడ ?” బయలుదేరుతూ, విధిలేక అడిగాను.

“శకుంతలమ్మగారు!” తూనీగలాగా

గెత్తాడు.

ప్రొద్దుట్నుంచీ తిరుగుతూ నే వున్నాను. కాళ్లు లాగుతున్నాయి. అలాగే కాళ్ళీడ్చుకుంటూ వెళ్లాను.

శకుంతలమ్మగారు మేడ దిగివచ్చి, వరండాలో కుర్చీ వేయించింది, నే వెళ్ళేసరికి ! గేట్లోనే ఆగిపోయాను సంశయంతో.

"రాండి కూర్చోండి" ఆవిడ పిలిచింది !

ఆ శకుంతలమ్మ ఎవరు ? నే నెలా తెలుసు ? ఈ ప్రశ్నలన్నీ వేధిస్తూనే వున్నాయి. కూర్చున్నాను. చల్లటి నీళ్ళు పెట్టి మొహం కడుక్కున్నాను. ఆవిడే తువ్వాలు పంపింది. మంచినీళ్ళు త్రాగి, కుర్చీలో కూర్చుంటే, చల్లటి గాలికి ప్రాణం లేచివచ్చింది. గడప అవతల, ఆవిడ నిలబడ్డది. మొహం సరిగ్గా కనబడలా, తలొంచుకున్నందు వల్ల.

"ఎప్పుడొచ్చారు ?"

చెప్పాను.

"చంద్ర బాగుందా ?"

క్షణం విస్తుపోయాను. చంద్ర ఈవిడ కెలా తెలుసు ? అని.

"లేదండి ! ఆవిడకు జబ్బుగా వుంటే ఇక్కడకు తెచ్చాను."

"ఏం జబ్బు ?"

చెప్పాను.

కున్నాను. తెలియని అపరిచిత వ్యక్తి, అంత సానుభూతి చూపుతుంటే.

"ఎంత బాగా పాడేది !" అని కూడ అంది.

అవును.

చంద్రిక, అద్భుతంగా పాడుతుంది. ఆ పాట వింటే మత్తెక్కుతుంది. ఒళ్ళు మైమరపిస్తుంది. అలా వినాలనిపిస్తూనే వుంటుంది.

"మీరు ?......"

నా ప్రశ్నకు ఆవిడ హేలగా నవ్వింది. కొంగు భుజం నిండుగా కప్పుకుంది. నన్ను చూసి సిగ్గుపడ్డట్లుగా తోచింది నాకు !

"మీరు మర్చిపోయుంటారు. మీకు తెలియనిదాన్నేమీ కాదు."

నాకు చాలామంది స్త్రీలతో పరిచయ ముంది. అందులో ఈవిడ ఎవరు ?

ఆలోచించే ఓపిక, తీరిక లేదు. పిచ్చికుక్కలా తిరుగుతున్న నాకు నిద్ర కావాలి, కడుపుకు తిండి కావాలి! చంద్రను మర్చిపోవాలి. అప్పుడే నాకు శాంతి !

"వస్తానండి !"

ఆవిడ, శకుంతలమ్మగారు, ఒక్క ఉదుటున బయటకు దూకి, "వెళ్లొద్దు ! ఈ పూట నా ఆతిథ్యం స్వీకరించండి. అంతగా అయితే రేపు వెడుదురుగాని" ప్రార్థించింది !

ఏం బాగోలేదు. ఇవ్వాలో రేపో అన్న ట్లుంది."

"తెలుసు. మీ పరిస్థితి అర్థం చేసుకోగలను. ఎలాగూ యిప్పుడు ఆస్పత్రికెళ్ళి చేసేదేం లేదు. మీ చంద్రను చూసుకోటానికి నేను ఏర్పాట్లు చేస్తాను...సరేనా ?"

నే నంగీకరించక తప్పలేదు.

వేడి వేడి కాఫీ త్రాగితే, ప్రాణం లేచివచ్చింది. కడుపులో ప్రేగులు సొమ్మసిల్లినవల్లా, త్రాణ వచ్చి హుషారు తెచ్చుకున్నాయి. అద్దంలో ముహం చూసుకుంటే ఏముంది. పీక్కుపోయిన కళ్ళు, పెరిగిన గడ్డం, ముడతలు పడుతున్న నుదురు, గారపట్టిన పళ్ళు......యిదీ రూపం ! నేను జీవచ్ఛవాన్ని. నీడ లేక, తోడు లేక, పలకరించే దిక్కులేక సుడిగాలికి లేచిపొయ్యే పుల్లిస్తరాకులాంటి బ్రతుకులో, ఈ రోజు నవవసంతం వచ్చింది !

గడ్డంగీసుకుని, షవర్‌బాత్ చేసి, ఫ్యాన్ క్రింద కూర్చుంటే, సుఖం అంటే ఏమిటో. ఎలా వుంటుందో గుర్తుకొచ్చింది. అదే సమయంలో చంద్ర గుర్తుకొచ్చింది.

......చంద్ర ?

బి. ఏ. చదువుతూ, తొలిసారి నాటకంలో వేషం, అదీ హీరో వేషం వేసిన నాకు, చంద్ర హీరోయిను. ఆడుతుంది. పాడుతుంది. నాకు అదే తొలి అనుభవం. చంద్ర ధైర్యం చెప్పింది. భయంతో, చమటలు పట్టి, బెదిరిపోతున్న నన్ను, గ్రీన్‌రూం ప్రక్క వరండాలోకి తీసుకువెళ్ళి బుజ్జగించి, భయం పోగొట్టి, బుగ్గమీద ముద్దెట్టుకుని, నీవు మగవాడివి సుమా అని హెచ్చరించింది.

అదే తొలి అనుభవం అటు నాటక రంగంమీద, ఇటు స్త్రీ సాహచర్యం తోటీనూ.

ఉద్యోగం రాలేదు ! అనే కంటే ప్రయత్నించలేదు అనటం సబబు. నాటకాలు - రాత్రింబవళ్లు చంద్రతో సాహచర్యం. బ్రతుకు బాట తప్పింది. అని చంద్ర పొయ్యాక తెలిసింది. అది వేరే విషయం. కానీ చంద్ర ...

ఆలోచనలు, ఆశ, రేపటి గురించి భయం వీటితో సతమతమవుతుంటే... శకుంతల వచ్చింది.

వస్తూ, తన వెంట అమృతం తెచ్చింది. బల్లమీదపెట్టి నవ్వుతూ, ఎదురుగా నిల్చుంది. శకుంతల దేవతలా స్వచ్ఛంగా, సుందరంగా కనబడసాగింది. నేను బ్రతుకులో స్త్రీకి, సీసాకు లొంగిపోయాను. అది నా బ హీనత ! అదింకా శకుంతలకు జ్ఞాపకం వున్నందుకు, దాన్ని గుర్తు

కున్నాను.

"తీసుకోండి !"

"నే నెవర్నని యింత మర్యాద చేస్తున్నావ్ ?"

కళ్లూ కళ్లూ కలుసుకున్నాయి. ఆమె కళ్ళల్లో లీలగా కన్నీళ్ళు, నావి తడారిన కళ్ళు !

"మీరు మర్చిపోయినా, నేను మర్చిపోలేదు." శ కుం త ల కంఠం జీరవోయింది.

"గతాన్ని గుర్తుకు తెచ్చుకుని, వర్తమానాన్ని నా శ నం చేసుకోవడం మూర్ఖుల లక్షణం" అని ఓ నాటకంలో డైలాగు గుర్తుకొచ్చింది. అమృతపానం మొదలుపెట్టాను. శకుంతల ఎదురుగా కూర్చుంది తెల్లని చీర, పసిడి శరీరచ్ఛాయి ! ఆమె శ్వేనీ దేవతలా వుంది నాకు.

గొంతులోంచి జారిన ద్రవం, కడుపులో అగ్నిపర్వతాలను లేపింది. క్షణాలమీద నరాలలోకి విద్యుత్ ప్రవహించింది. బీటలువారిన నేలమీద తొలకరివాన కురిసినట్లుంది, నాకు !

మత్తు! ప్రేమయినా సరే, వ్యామోహమైనా సరే. సినిమాలపై మోజయినా సరే ! మత్తు. ఆ మత్తులో వ్యక్తిత్వం నాశనమవుతుంది. అదే నాకూ జరిగింది! నిజం !

వెండితెర వెలుగులోకి ప్రయాణమైనాన నన్నాపటానికి, దారి మళ్ళించటానిక పుస్తె కట్టించుకున్న పిల్ల, కొత్త కోడలు తల్లి అమాయకురాలు. నా ఆటలు, వే లకు, బాధ్యత నాదే అయింది !

"ఇవ్వాళ చాలా సుదినం! ఎన్నేళ్ల మళ్లీ మీరు కన్పించారు !"

శకుంతలవేపు చూశాను. ఆ మొహంలో అనిర్వచనీయమైన ఆనంద వుంది. ఆమె కళ్లల్లో వెలుగు వెన్నెల వుంది.

నా దర్శనంకోసం కళ్లు కాయల కాచేలా చూసే మనిషి ఒకరున్నార ఈనాటిదాకా తెలియదు.

"ఇక్కడ తెలిసిన మనిషుంటే చూచిపోదామని వచ్చాను !" యి సంజాయిషీ కాదు నా ఉద్దేశ్యంలో !

"ఏమయితేనేం వచ్చారు. అది న అదృష్టం !"

శకుంతల జుత్తు నెరుస్తున్నది వార్ధక్యం, బెరుకు బెరుగ్గా, ఆమెన ఆక్రమించుకుంటున్నది. నిరీక్షణ ఆమెలో అందాన్ని పోనివ్వటంలేదు!

శకుంతలను ఎక్కువసేపు చూడట మర్యాద కాదు ! అన్న భావన వచ తలొంచుకున్నాను.

"మీ ఆరోగ్యం బాగున్నట్టు లేదు!

"అవును !"

"మందు తీసుకోకపొయ్యారా !"



"మద్రాసులో మందు దొరకటం లేదు !"

శకుంతల నవ్వింది, చవితి చంద్రుడిలా !

"అబ్బాయి డాక్టరు !"

"ఎవరి అబ్బాయి ?" నా ప్రశ్నకు శకుంతల క్షణం విస్తుపోయింది.

"లేవండి ! భోజనం చేద్దురుగాని !"

ఆమె వెళ్లాక, నా పొరపాటుకు బాధ పడ్డాను. ఆమె ఎవరని, ఆమె ఆతిధ్యం స్వీకరిస్తున్నాను.

శకుంతల పెళ్ళి ఫోటో చూసి, రోజులు ఎంత త్వరగా గతించి పొయ్యాయో తెలుసుకున్నాను. నోటి దగ్గర పెట్టుకున్న పాలగ్లాసు చేజారి పోయింది వగచి లాభంలేదు.

"అదొక్కటే మిగిలింది !" శకుంతల మాటలకు ఉలిక్కిపడ్డాను. ఆ ఫోటో దగ్గరనుండి వెళ్ళి భోజనం దగ్గర కూర్చున్నాను.

ఆకలి రుచి ఎరగదు. ఆవేశపూరితు

దను ఆలోచన రాదు. ఇవి నా పట్ల నిరూపించబడ్డ నిజాలు.

...వెండితెర వెలుగు, ఎండమావి! మెరిసే తారలను చూసి, అక్కడ అంతా ధనం, ఆనందం, స్వర్గసీమ అనుకుని వెడితే, మిగిలేది, పిడికెడు సానుభూతి, ఒక జీవితకాలం ఖర్చూను. అది తెలిసేసరికి చంద్ర పాటకన్నా, ఆమె అందానికీ, శరీరానికీ విలువ పెరిగింది. బ్రతుకుమీద ఆశ, రేపు రాబొయ్యే అదృష్టం గుర్తుకొచ్చి, వ్యక్తిత్వాన్ని చంపుకుని, మనస్సుని మూగదాన్ని చేసి, ఎన్నో రాత్రులు, చంద్రతో బంధాలు తెంపుకుంటే...... ఆఖరుకు మిగిలిందేమిటి ?

చంద్ర, రోగాలతో క్రుగ్గి, నిరాశతో క్రుంగి, కూంనదీ ప్రవాహంలో కలిసి పోయింది, వెలుగూ, వెన్నెలా తన తోనే తీసుకుని !

వెనుతిరిగి చూసుకుంటే...ఏముంది. తలకొరివిపెట్టటానికన్నా రాని కొడు కోసం ఆక్రోశిస్తూ కన్నుమూసిన తల్లి, కనపడితేనే చెదపురుగులా చూసే బంధువులు. భ్రష్టుడవయ్యావురా వెధవా, అని గేలిచేసే స్నేహితులు, చుట్టూ అంధకారం, వృద్ధాప్యంలోకి అడుగిడుతున్న వయస్సు......!

"అన్నం తినండి !"

తలెత్తి చూశాను. నా కళ్ళు మసకలు క్రమ్మాయి కన్నీళ్ళతో !

"చంద్ర గుర్తుకొచ్చిందా ?"

శకుంతల ప్రశ్నకు, అవుననీ కాదనీ సమాధానం చెప్పలేదు. చెయ్యి కడు క్కుని, మంచంమీద వాలాను.

శకుంతల వచ్చింది. వచ్చి, కుర్చీ దగ్గరగా లాక్కుని కూర్చుని, "నిద్ర పోతున్నారా ?" అనడిగింది.

తలెత్తి చూశాను.

"ఈ ఫొటోల్లో ఏ అమ్మాయి బావుందో చెప్పండి."

నాలుగు ఫొటోలు నా ముందుంచింది. చూశాను.

"ఎవరి కీ అమ్మాయిల ఎన్నిక ?"

శకుంతల నవ్వింది. చంద్ర పాడినట్లు తోచింది ఆ నవ్వు చూశాక ?

"ఈ అబ్బాయికి !"

"ఈ అబ్బాయెవరు ?"


శకుంతల తీక్షణంగా చూసిందినా వేపు.

తలొంచుకున్నాను.

ఆ అబ్బాయినే చూస్తూ వున్నాను. ఈ మొహం ఎక్కడో చూసింది. లేదా, ఈ ఫొటో ఎక్కడో చూశాను ! ఎక్కడ ?

నగరం, నిశ్శబ్దంలోకి, నిద్రలోకి, చిక్కటి చీకటిలోకి వొరిగిపోతున్నది. రాత్రి కరిగిపోతున్నది.

"మాడండి ! నేను అలసిపొయ్యాను బరువు బాధ్యతలతోటి ! నాకు తోడు కావాలి ! ఆ తోడు మీ రెందుకు కాకూడదు ?" శకుంతల మాటలు




ఆజ్ఞా! ప్రార్థనా! విన్నపమా! వేడుకోలా! నిర్ణయించుకోలేకపోయి నాను.

శకుంతల లేచి వెళ్ళింది, కారు చప్పుడు విని.

కారులోంచి, మల్లెపువ్వులా, పెరిగిన పాలవృక్షంలా వున్న కుర్రవాడు దిగాడు. శకుంతలను పొదివి పట్టుకున్నాడు. ఆమె కళ్ళల్లోని వెలుగు రేఖల్లో అడుగులేస్తూ మేడమీద కొచ్చాడు.

నేను తలవంచుకున్నాను!

"మీరే నన్నమాట!......ప్రొద్దు చాలాపోయింది, డిస్పెన్సరీ నుంచి తెముల్చుకు వచ్చేసరికి ఈవేళైంది! మిమ్మల్ని చూడటం యిదే అయినా, మీ గురించి నాకు అన్నీ తెలుసు. నా గురించి తెల్లారేక తెలుసుకుందురు గాని!"

అతను వెనుతిరిగాడు, శకుంతలతో. నేను తలెత్తాను. "మిమ్మల్నిదివరలో ఎక్కడో చూసిన జ్ఞాపకం!" అతను అన్నాడు.

నాకు నోట మాటరాలేదు.

"అవును కదూ?" నిలేశాడు.

అవునని చెప్పలేకపొయ్యాను. అతను నవ్వాడు.

"ఇంకా ఆ ఉద్యోగంలోనే వున్నారా?"

నాకు నరాలు కుంచించుకు పోతున్నాయి. రక్తం గడ్డకట్టుకుపోతున్నది.

శకుంతల మా సంభాషణ వింటూ, చిత్తవోయి చూస్తున్నది.

"రేపు తీరిగ్గా మాట్లాడుకుందాం!" అతడు వెళ్ళిపోయాడు శకుంతలతో!

నాకు నిద్ర రాలేదు ! రాదేమో ?

...వారంరోజుల నాడు......

దొంగతనంచేసి, ఆస్పత్రిలో దొరికి పోయాను. డాక్టరు జాలి దలచి, "చూడు ! నిన్ను చూస్తుంటే జాలి కలుగుతున్నది. యింత వయసొచ్చింది! చూస్తే సంస్కార గలవాడిలా కనబడు తున్నావు. చెడి బ్రతుకుతున్నా, బ్రతికి చెడ్డా, దొంగతనం చేయటం చాలా తప్పు ! వెళ్ళు ! మళ్ళీ యిలా చేశా వంటే కళ్లు పీకేస్తాను. గెటవుట్ ! రోగ్" అని పంపేశాడు....... అది జ్ఞాపకం వచ్చింది. దుఃఖం పొంగి వచ్చింది ! జీవితంలో రెండవసారి, మొదటిది చంద్ర కాలగర్భంలో కలసిన నాడు, ఏడ్చాను !

రాత్రికి వార్ధక్యం ముంచుకు వచ్చింది. కాలం చెయ్యటానికి సిద్ధ మవుతున్నది ! తూర్పున తెల్లవారుతూ, ప్రకృతి పురిటినొప్పులు పడుతున్న వేళ,

నాకు పూర్తిగా మెళకువ వచ్చింది! లేచాను. కాళ్ల దగ్గర తలానించి, తియ్యటి కలలు కంటున్న శకుంతల నిద్రకు భంగంలేకుండా లేచి, శకుంతల పెళ్ళిఫొటో దగ్గర ఆగాను.

శకుంతల కళ్ళలో ఆశ వుంది. మొహంలో సిగ్గు, సౌకుమార్యం వున్నాయి. చెక్కుచెదరని ఆత్మ విశ్వాసం వుంది ! అవే ఆమెకు ఈనాడు రెండంతస్తుల మేడమీద, డాక్టరై, ప్రయోజకుడైన కొడుకు నీడన వుంచాయి.

ఆమె అలాగే వుండాలి !

అదే శ్రేయస్కరం.

నేను, కాలిపోయి, స్మశానంలో మిగిలిన కట్టెను. యిలాగే బ్రతుకు వెళ్ళమార్చాలి !

ఆమెకు తాళికట్టిన భర్తగా, యింకేం చెయ్యలేను......

అందుకే వెడుతున్నాను ... కనబడ నంత దూరం......

---


సానుభూతి చూపితే రగులుతుంది ఆశాజ్యోతి

సాయమందిస్తేనే వెలుగుతుంది అసలైన జ్యోతి

— సహాయనిధికి విరాళమివ్వడం మీ విధి